19.5.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:20 విడిప్రతి:రూ.2.00లు

Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

ఇండియన్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్
Indian Airlines Limited

Phone:288678

TICKETS AVAILABLE AT NELLORE
CONFIRMED TICKETS ISSUED IN MINUTES
OFFICIAL AGENTS WITH TICKET STOCK

Sri Sai International Travels
12, Rangasai Complex, A.C. Centre
Trunk Road, NELLORE - 524 001.

*ఎన్టీఆర్ ఆమె చేతిలో ఎంతటి కీలు బొమ్మో లోకానికర్థమైంది!*

# అల్లుళ్ళపై పార్వతి పాశుపతాస్త్రం!

కార్పొరేషన్లు పార్టీ పదవులను పెద్ద ఎత్తున పంపకం పెట్టడం ద్వారా శ్రీమతి లక్ష్మీపార్వతి అల్లుళ్లిద్దర్నీ అదురు దెబ్బ కొట్టారు. ఎన్‌టి రామారావు పైన తనదే పూర్తి ఆధిపత్యమని; తద్వారా ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ తన మాటే చలామణీ అవుతున్నదన్న నిజాన్ని అందరికీ చాటి చెప్పారామె. తెలుగుదేశం రాజకీయాలలో చాలా నాటకీయమైన, ప్రాధాన్యత కల్గిన పరిణామమిది.

## కార్పొరేషన్, పార్టీ పదవుల పంపకం

ఎన్టీఆర్ వద్ద అల్లుళ్లి ద్దరికీ పెద్దగా విలువ లేదన్న విషయం తెలిసిందే. చంద్రబాబు కాంగ్రెస్‌లో శిక్షణ పొందిన వారు కాబట్టి, ఆ లోపం బయటకు కన్పించకుండా, రోజులు నెట్టేస్తున్నారు. బలీయమైన రెండు శాఖలకు మంత్రి కావడమూ ఆయన బలహీనతలను కప్పి పెడుతున్నది. తన శాఖలో పనుల కోసమైనా ఎమ్మెల్యేలు, అధికారులు తన చుట్టూ తిరిగేట్లు చేసుకో గల్గుతున్నారు. కాని వెంకటేశ్వర రావుకు, ఆ అవకాశం లేదు. ఆయనకు ఏ అధికారమూ లేదు. పైపెచ్చు పార్లమెంట్ ఎన్నికలు దగ్గరలోకి వచ్చేశాయి. అందువల్ల ఆయన రాజకీయంగా రోజు రోజుకీ బలహీనుడై పోతున్నారు.

వీరిద్దరిని లక్ష్మీపార్వతి చాలా సులువుగా ప్రక్కకు నెట్టేయ గల్గారింత కాలం. అయితే హరికృష్ణ దూకుడే ఆమెను కలవర పరచింది. టెక్కలి సీటు తనకు రాకుండా చేయడంలో హరికృష్ణ సాధించిన విజయం ఆమెకు తీరని పరాభవమే. హరికృష్ణ అడ్డం పడకుండా వుండి వుంటే ఆమె అసెంబ్లీలోకి ప్రవేశించి వుండేది. హరికృష్ణ తిరుగుబాటు ప్రకటిస్తే ఎన్టీఆర్ పిల్లి వలె ముడుచుకొని పోవడం ఆమె దృష్టిని దాటి పోలేదు. పరీక్షా సమయం వస్తే రామారావు గారు తనను పరాయి దానిగా పరిగణించి, తన స్వంత కుటుంబ సభ్యుల వైపే మొగ్గు చూపుతాడేమో నన్న సందేహం ఆమెను పీడిస్తున్నది.

దీనికి తగినట్లే ఇటీవల ఎన్టీఆర్ తాను ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత పార్టీ నిధుల రూపంలో కాని, విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందం సొమ్ము కాని, ఇతర రూపంలో అందిన ముడుపులు కాని

8వ 11 పేజీలో




శ్రీ సరస్వతి విద్యాలయం

# NARA

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం ఎదురుగా
24.11.385 - విద్యానగర్
నెల్లూరు - 524 003.
ఫోన్: 27755

రెసిడెన్షియల్ & నాన్ రెసిడెన్షియల్
జూనియర్ కాలేజి మరియు EAMCET కోచింగ్

బాలురకు - బాలికలకు
హాస్టలు సౌకర్యం కలదు

తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో
**Bi.P.C.** మరియు **M.P.C.** గ్రూపులలో

డైరక్టర్
డాక్టర్ ఎస్.వి. నరసింహులు, ఎమ్.ఎస్సీ, పి.హెచ్.డి.
మాజీ 'కోరా' డైరక్టర్

1995 - 96 విద్యా సంవత్సరంలో జూనియర్ ఇంటర్ మీడియట్ **Bi.P.C.** మరియు **M.P.C.** గ్రూపులలో ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుచున్నాము. అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు పై చిరునామాకు రూ. **40.00** మనియార్డరు ద్వారా మాత్రమే **(M.O. Only)** పంపి పొందవచ్చును.

మా కళాశాల ప్రత్యేకతలు
1. గత రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో కృషి చేస్తూ రాష్ట్ర స్థాయిలో అత్యున్నత ర్యాంకులను - వేలాది సంఖ్యలో వైద్యులను - ఇంజనీర్లను తయారు చేసిన ఉపన్యాసకుని పర్యవేక్షణ.
2. నిష్ణాతులైన అనుభవశాలురైన ఉపధ్యాపకులచే శిక్షణ.
3. క్లాసులో విద్యార్థుల సంఖ్య పరిమితం (40 - 50)
4. జూనియర్ ఇంటర్మీడియట్‌లోనే థియరీతో పాటు ప్రాక్టికల్స్ మరియు EAMCET కొరకు ప్రత్యేక శిక్షణ.
5. విద్యార్థిలోని నిగూఢమైన ప్రతిభాపాటవాలను వెలికి తీసే ప్రత్యేకమైన ప్రేమాభిమానాలతో కూడిన విద్యాబోధన.

# మంచి షేర్లు కొనను ఇదే మంచి అదను!

షేర్ మార్కెట్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చే అవకాశం కన్పిస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉపశమించి ఆశలు రేకెత్తించే సంఘటనలు తటస్థిస్తున్నాయి.

మార్కెట్ పునరుజ్జీవం పట్ల విశ్వాసం కల్గడానికి ప్రథమ కారణం రాజకీయ సుస్థిరత. అసమ్మతి వాదుల కార్యకలాపాలు కాంగ్రెస్ పార్టీలో పివి బలాన్ని క్షీణింప జేయలేవని రుజువై పోయింది. కుమార మంగళం ప్రతిపాదించిన కొత తీర్మానాలు చర్చకు కూడా రాకుండా సమసి పోవడం పివి చాతుర్యానికి ప్రతీక. దీనితో ఇప్పుడిప్పుడే పివి ప్రభుత్వానికి ఢోకా లేదని రుజువై పోయింది.

ఎం.ఎస్. షూస్ కంపెనీ దుశ్చర్యల విషయంలో సెబి అవలంబించిన కఠిన వైఖరి మార్కెట్‌లో గాంబ్లింగ్ చేసే వారి గుండెల్లో దడ పుట్టించింది. ఇప్పటి కిప్పుడు అటువంటి దుస్సాహసాలు మరెవ్వరూ

**డాక్టర్ దుర్గాప్రసాద్**

చేయరు; చేయలేరు. దీనివల్ల సాధారణ ఇన్వెస్టరులో మార్కెట్ వల్ల విశ్వాసం అంకురించింది.

మరొక ప్రక్క ప్రైమరీ మార్కెట్ వైఫల్యాలు, సెకండరీ మార్కెట్‌ను గట్టెక్కించే రీతిలో పరిణ మిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రైమరీ షేర్లకు తరలి వెళ్లే నిధులలో కనీసం 15 వేల కోట్లు సెకండరీ షేర్ల లావా దేవీలకు మరల వచ్చని అంచనా వేస్తున్నారు. ఇంత డబ్బు సాధారణ ఇన్వెస్టరు నుంచి మార్కెట్‌లోకి ప్రవహిస్తే దాని ప్రభావం ట్రేడింగ్ పై అపారంగా వుంటుంది.

పెద్ద కంపెనీలైన బజాజ్ ఆటో, ఐసిఐసిఐ మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి మంచి ఫలితాలు ప్రకటించాయి. టెల్కో, టిస్కో వంటి కంపెనీల ఫలితాలూ బాగుంటాయని పరిశీలకుల అభిప్రాయం.

వీటన్నింటి కంటె ముఖ్యంగా ఎగుమతులు పెరుగు తున్నాయి. ఈ ఏడాది మొత్తం ఎగుమతుల విలువ 80 వేల కోట్లు; 96 మార్చికి ఇవి ఇంచు మించు లక్ష కోట్లకు పెరగ వచ్చునని అంచనా. దీనివల్ల విదేశీ మారక ద్రవ్య నిల్వల పై ఒత్తిడి తగ్గి, ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా తయారౌతుంది.

దేశం లోపల కూడా పరిస్థితి బాగానే వుంది. బియ్యం, గోధుమల ఉత్పత్తి ఆశించిన దాని కంటె అధికంగా వుంది. ఎఫ్‌సిఐ గోడౌన్లు నిండి పోయాయి. అందువల్ల బియ్యం ఎగుమతులు ప్రారంభించ వలసి వస్తున్నది గత సంవత్సరం 300 కోట్ల రూపాయల విలువైన బియ్యం ఎగుమతైనాయి. ఈ ఏడాది ఇది 2500 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఆహార సమస్య లేనప్పుడు రాజకీయ సుస్థిరత సాధ్యమౌతుంది. శాంతి భద్రతలు బాగుంటాయి.

వీటన్నింటికి తోడు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మరొక సారి మన షేర్ మార్కెట్ వైపు ఆకర్షింప బడుతున్నారు. లాభార్జన నిష్పత్తి

కొరవ 10 పేజీలో

# పుట్టగొడుగుల వంటి కంపెనీలు పురిట్లోనే సంధి తగిలి పోతున్నాయి!

సెకండరీ షేర్ మార్కెట్ కొద్ది కొద్దిగా పుంజు కుంటు న్నప్పటికీ, ప్రైమరీ షేర్ల పరిస్థితి దారుణంగా వుంది. జనంలో షేర్ల పట్ల మోజును క్యాష్ చేసుకోవడానికి గత మూడు నాలుగేళ్లుగా ఎన్ని వేల కంపెనీలు పుట్ట గొడుగుల వలె పుట్టు కొచ్చింది మనకు తెలుసు. సెబి కార్డు చేత పట్టుకొంటె కోట్ల రూపాయల మనీ పర్సు జేబులో పెట్టుకొన్నట్లేనని భావించే వారు కంపెనీ ప్రమోటర్లు. పత్రికల్లో ప్రకటన రావడమే ఆలస్యం. పోటీలు పడి, బ్లాక్‌లో షేర్ అప్లికేషన్ ఫారాలు కొని ఎగబడి డబ్బు కట్టే వారు జనం. అది చూసి మరిన్ని కంపెనీలు షేర్లు విడుదల చేసేవి. ఈ విష చక్రానికి ఇప్పుడు సడన్ బ్రేక్ పడిపోయింది. ప్రైమరీ మార్కెట్ ఘోరంగా విఫలమౌతున్నది.

కంపెనీలు విడుదల చేస్తున్న పబ్లిక్ ఇష్యూలు, ముప్పాతిక భాగం డివాల్వ్ అవుతున్నాయి. అవి జారీ చేసే మొత్తంలో సగ భాగం కూడా సబ్‌స్క్రయిబ్ కావడం లేదు. కొన్నిటికి అసలు ఓపెనింగ్‌లు లేవు. ఈ వారంలో ఇష్యూకు వచ్చిన రఘువిషి ప్లాస్టిక్స్ కంపెనీ 70 లక్షలకు ఇష్యూ విడుదల చేస్తే 70 వేలు కూడా - అంటె, ఒక్కటంటె ఒక్క శాతం - వసూలు కాలేదు. కోఠారి గ్లోబల్ కంపెనీ 50 కోట్లకు ప్రీమియంతో ఇష్యూకు వస్తే కేవలం 16 కోట్లు వసూలైంది. వరల్డ్ లింక్ ఫైనాన్స్ అనే మరొక కంపెనీ పరిస్థితి కూడా అదే. సగం సబ్‌స్క్రిప్షన్ సైతం రాలేదు. సెబి నిబంధనల ప్రకారం ఈ కంపెనీలన్నీ వసూలైన సొమ్మును వాపసు చేస్తున్నాయి. పబ్లిక్ ఇష్యూకు పెట్టిన ఖర్చు నష్టంతో పాటు, ఆ కంపెనీలు నిధుల కొరతలో అల్లాడి పోతున్నాయి.

చావు తప్పి కన్ను లొట్ట బోయినట్లు అవసరమైనంత మేరా కష్టపడి సబ్‌స్క్రయిబ్ చేయించిన కొన్ని కంపెనీల పరిస్థితి మరింత అధ్వాన్నంగా వుంది. ఈ కంపెనీల షేర్లు లిస్ట్ అయిన తర్వాత ముఖ విలువను సైతం పొందలేక పోతున్నాయి. మార్కెట్‌లో వీటికి ట్రేడింగ్ అవకాశాలే లేవు. ఈ వారంలో లిస్ట్ అయిన కొన్ని కొత్త కంపెనీల షేర్ల ధరలు ఇవీ.

| | | |
|---|---|---|
| యార్న్ టనిట్టింగ్ | : | రు.2.50లు |
| కన్సాలిడేటెడ్ సెక్యూరిటీస్ | : | రు. 2.00లు |
| యూరోమార్వే ప్రాడక్ట్స్ | : | రు. 2.00లు |
| రాక్‌ల్యాండ్ | : | రు.1.00లు |
| ఆశీర్వాద్ స్టీల్స్ | : | రు. 5.00లు |
| కళ్యాణి రిఫైనరీస్ | : | రు. 3.00లు |

ప్రైమరీ షేర్లకు పెట్టుబడి పెడితే, రు 10 ల కంటె షేర్ ధర తగ్గదు కాబట్టి నష్టం రాదనే ధైర్యంతో సాధారణంగా ప్రజలు షేర్లకు దరఖాస్తు చేస్తుంటారు. పై కంపెనీల లిస్టింగ్ ధరలు చూస్తే అదెంత గ్రుడ్డి నమ్మకమో

**కొత్త పబ్లిక్ ఇష్యూ షేర్లు కొనే వారు లేరు; కొన్నా ట్రేడింగ్ జరగడం లేరు; ప్రైమరీ రీ మార్కెట్ పరమ డేంజర్‌గా వుంది**

అర్థమౌతుంది. వీటి షేర్లకు దరఖాస్తు చేసిన వారందరూ నష్టపోయి వుంటారు.

ఏదో ఒక రూపంలో తమ ఇష్యూలు సబ్‌స్క్రయిబ్ అయిందని్పించు కోవడానికి పలు కంపెనీల ప్రమోటర్లు బ్రోకర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రైమరీ మార్కెట్ బాగా వుండే రోజులలో బ్రోకర్లకు ఒకటి నుంచి ఒకటిన్నర శాతం ఇన్‌సెంటివ్ ఇచ్చి, దరఖాస్తులు విరివిగా స్వీకరించే వారు. ఇప్పుడా ఇన్‌సెంటివ

కొరవ 7 పేజీలో

Phone 27788

MODERN SCHOOL

SARASWATHI NAGAR, NELLORE - 524 002

1992
STARTED OFF WITH CENT PERCENT RESULTS WITH DISTRICT FIRST IN TENTH

1993
IMPROVED BY CENT PERCENT FIRST CLASSES

1994
TOPS WITH CENT PERCENT RESULTS AND "SHARMILA" HAVING SECURED EIGTH RANK IN THE STATE

1995
ANXIOUSLY AWAITING HOW WE ARE GOING TO EXCEL OUR BEST RECORD



OUR ENDEAVOUR IS TO BE BEST YEAR AFTER YEAR

ADMISSIONS COMMENCED

## ఉత్తరక్రియలు

మా తల్లి

## పులిమి నాగమునెమ్మ గారు

స్వర్గీయ పులిమి చెంచురెడ్డి గారి భార్య, నెల్లూరు
12.5.95 తేది శుక్రవారం స్వర్గస్థులైనారు. వారికి దైవ సన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తున్నాము. వారి కర్మకృతువులు 24.5.95 బుధవారం ఉదయం రేవు నెల్లూరు, టౌన్‌హాలు ఎదురుగా, 17/276, సంటిరెడ్డి వీధి, దండువారివీధిలోని మా స్వగృహమున జరుగును.

కొడుకులు - కోడళ్ళు: పులిమి వేణుగోపాలరెడ్డి - కవిత
పులిమి సోమశేఖర రెడ్డి - హను

కుమార్తెలు - అల్లుళ్లు: పాకనాటి సరస్వతి - రమణారెడ్డి
పెనుబోలు ఇందిర - రాజగోపాలరెడ్డి (కోరా)
పొన్నపోలు నళినిరాణి - దయాకర రెడ్డి (నిప్పో)

# నెల్లూరు రచ్చబల్లో

[illegible]

### జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి 21 తేది ఉదయం మద్రాసు మీదుగా వారు చేరుతారు. సాయంత్రం నెల్లూరు; రాజీవ్ వర్ధంతి సభ. 22 తేది వారు; 23 తేది ఉదయం తిరుపతి మీదుగా హైదరాబాదు.

### చక్కెరమంత్రి

చక్కెర మంత్రి శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డి జిల్లాలోనే వున్నారు. 18 తేది కోటలో విశ్రాంతి; ఈ రోజు (19 తేది) గూడూరు; రేపు (20 తేది) వితవలూరు మండలంలో పర్యటన. సాయంత్రం హైదరాబాదు.

### సిఐల బదలీలు- వీరారెడ్డి పునరాగమనం

జిల్లాలోని పలువురు పోలీసు సర్కిల్స్ పెక్టర్లను బదలీ చేశారు. వీటిలో ప్రధానమైనది - టౌన్ సిఐ శ్రీ వీరారెడ్డి బదలీ! మునిసిపల్ ఎన్నికలలో తనకు అనుకూలంగా పనిచేయ నందుకు శిక్షగా ఆయన్ను వైటి నాయుడు కోవూరుకు బదలీ చేయించారు. అంత కంటె బలీయమైన మరొక తెలుగు నాయకుడు ఆ బదలీ రద్దు చేయించి తిరిగి యథా స్థానంలో నియమింప జేశారు. రాజకీయ చదరంగంలో అధికారులు పావులు కావడం సరా మామూలే; కాని ఒక్కొక్క సారి ఆ పావులే రాజకీయ వాదులకు చెక్ చెప్తుంటాయి.

టౌన్ ట్రాఫిక్ సిఐ శ్రీ రాజ్‌కుమార్ సిబిసిఐడికి బదలీ అయ్యారు. రాజ్‌కుమార్ ప్రతిభా వంతుడైన అధికారి. రాజీవ్ గాంధి హత్యోదంతం పై దర్యాప్తు జరిపి, శివరాసన్ అంతు తేల్చిన కేంద్ర నేర పరిశోధన ప్రత్యేక బృందం 'సిట్'లో పనిచేసిన సమర్థుడు. కష్ట జీవి. ట్రాఫిక్ కంటె సిబిసిఐడి నుంచి అవకాశం ఆయనకు.

వివాదాస్పదుడైన సూళ్లూరు పేట ఎస్ఐ శ్రీ రజని కాంత్ రెడ్డి ప్రమోషన్ పై ఎసిబి ఇన్స్‌పెక్టరుగా నియమితులైనారు.

### వైఎస్ఆర్ పై హత్య కేసు ఉపసంహరణ?

చెన్నూరు జంట హత్యల కేసులో ప్రథమ ముద్దాయి అయిన రాపూరు ఎమ్మెల్యే శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డిని రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వినికిడి. ఆ కేసులో నుంచి ముద్దాయిగా ఆయన పేరును తొలగిస్తూ అసాధారణ ఉత్తర్వు జారీ చేయబోతున్నారట.

ఇంకా ధృవ పడలేదు కాని, ఇది నిజమైతే మాత్రం అత్యంత దారుణమైన విషయం. వైఎస్ఆర్ ఆ కేసులో ప్రథమ ముద్దాయి. సాక్ష్యాలు బలంగా వున్నాయి. ప్రాసిక్యూషన్ న్యాయవాదులు, పోలీసులు కుమ్మక్కై డిఫెన్స్ న్యాయవాదులతో చేతులు కలిపి సాక్ష్యాలు తారు మారు చేయడానికి

కొంత 7 పేజీలో

# కలెక్టరేటా - చేపల మార్కెటా?

ఆ ప్రాంగణం అంటే బాధగా వుంది; వారు గుండతం వీలు కావడం లేదు. నెల్లూరు కలెక్టరాఫీసు అవినీతికి నిలయంగా మారి పోయింది. ఏ అధికారికా అధికారి అంగళ్లు తెరిచేశారు. ఎవరికి దొరికినంత వారు జపురు కుంటున్నారు. చాలా అసహ్యంగా, రోతగా వుంది పరిస్థితి.

రెవిన్యూ ఉద్యోగుల బదలీల విషయంలో అయితే వేలం పాటే. జిపిఎ పోస్టింగుకు 30 వేలు; డిఎస్ఓ ఆఫీసుకు బదలీ కోరితే పదివేలు; కీలక మండలాలలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ పోస్టింగ్ అడిగినా దానికి ఒక రేటు. పబ్లిక్‌గా, పచ్చిగా, బజారున పడి మరీ ట్రాన్స్‌ఫర్ ఉత్తర్వులను విక్రయిస్తున్నారు. డిఆర్ఓ గారు ఈ నెలాఖరులో రిటైరౌ తున్నారట. ఆఖరి రోజులు ఆయనకు చాలా విలువైనవి కదా? ప్రతి రోజూ బదలీల ఉత్తర్వులు ఒక ప్రవాహం వలె విడుదల లౌతున్నాయి. ఉద్యోగులను తమ చిత్తం వచ్చినట్లు మార్చి పారేస్తున్నారు. వేసిన ఉత్తర్వులు వారే రద్దు చేసి, మళ్లీ వేరే స్థానాలకు మారుస్తున్నారు. కొందరిని గాలిలో నిలబెట్టి బేరాలాడు తున్నారట. ఈ బదలీలకు ఒక పద్ధతి, ఒక నియమం, పరిపాలనా అవసరం అంటూ లేవు.

జాయింట్ కలెక్టర్ గారికి, కలెక్టర్ గారికి ఈ వేలం పాట విషయం బాగా

> **బదలీలకు వేలం పాట!**

తెలుసు. కాని తమకు తెలియనట్లే నటిస్తున్నారు.

కలెక్టరేట్ ఇంత లంచా... మయం కావడం ఎప్పుడూ లేదు; గతంలో దిగజారుడు చరిత్రలో లేదు. ఇక్కడ పనిచేసిన ఏ కలెక్టరూ, ఏ జాయింట్ కలెక్టరూ తమ పదవులనింత నిస్సిగ్గుగా దుర్వినియోగం చేయలేదు. హుందా తనానికి, సత్సాంప్రదాయాలకు పెట్టింది పేరైన కలెక్టరేట్ చేపల మార్కెట్ కావడం గర్హనీయం! ఇది క్షంతవ్యం కాదు. అధికారులింత దుర్బలులు కావడం తెలుగు ఎమ్మెల్యేలకు పగిండి నట్లుంది. తమ పనులు సులభంగా చక్క బడుతుండడంతో వారూ ఆనందంగా వున్నారు.

కలెక్టర్ గారూ - తమ పరిపాలన రోమ్‌లోని నీరో చక్రవర్తిని తలపింప చేస్తున్నది. నెల్లూరు చైతన్య వంతమైన ప్రాంతం. తమరంత అలక్ష్యంగా వుండడం చాలా అభ్యంతరకరంగా వుంది. ఒకరికి చెప్పి, దారిలో పెట్టాల్సిన మీరే ఇట్లా ప్రవర్తిస్తే ఎట్లా? సరిదిద్దు కోండి - లేకుంటే గలభా రేగుతుంది.


## CHILLAKURU ANIL KUMAR MEMORIAL ENGLISH MEDIUM SCHOOL

(Recognised by Government of Andhra Pradesh)
**GUDUR - NELLORE DISTRICT**

Admissions are going on for Baby Class to VIII Class in English Medium. For details please contact the Principal. Telugu Medium secion in VIII Class for girls only will be started from this academic year. Those who passed VII Class in first division only need apply.
*** Hostel Facility available**
**Wanted:** Qualified Telugu Pandits. Attend for interview in person on 24th of this month at 10 A.M. in the School premises with all your testimonials.

**Dr. C.R. Reddy,** M.S.,
Correspondent

## ఆ ఆదర్శమూర్తిని స్మరించుకుందాం-
## ఆయన ఆశయ సాధనకు ప్రతినబూనుదాం!



భారతజాతికి ఆశాజ్యోతిగా, యువతరానికి
ఆశయ స్ఫూర్తిగా, కాంగ్రెస్‌కు పునరుజ్జీవకుడుగా
ఆదర్శ జీవితం గడిపిన భారత ప్రధాని

# స్వర్గీయ రాజీవ్ గాంధీ

నాలుగవ వర్ధంతి సభ మే 21 తేది ఆదివారం సాయంత్రం
6.30 గంటలకు నెల్లూరు ఎసి సెంటర్‌లో జరుగుతుంది
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు
**శ్రీ ఆనం సంజీవ రెడ్డి**
అధ్యక్షత వహిస్తారు
మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు
**శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి**
ముఖ్యఅతిథిగా వ్యవహరిస్తారు
మాజీ మంత్రులు శ్రీ పసల పెంచలయ్య, శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి,
శ్రీ కలికి యానాది రెడ్డి, ఎం.ఎల్.ఎ., మున్సిపల్ ఛేర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి,
జిల్లాలోని మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు జిల్లా పరిషత్ సభ్యులు
పాల్గొంటారు

కాంగ్రెస్ అభిమానులంతా తరలి రండి - ఆ మహనీయునికి జోహార్లర్పించండి!

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ**

రాత్రి 8.45 గంటలకు పాటకచేరి

# అంతర్జాతీయ అవార్డులు మా సొంతం! ఇక మీ ఆదాయానికి లేదు అంతం!!




1991 వ సంవత్సరము నుండి అంతరాతీయ నాణ్యతతో HDPE సంచులను తయారు చేస్తూ 1994 సంవత్సరములో ఇండియా స్టార్ అవార్డును. తదుపరి వరల్డ్ స్టార్ అవార్డును పొంది, మా సమర్ధతను నిరూపించుకున్నాం. నాటి నుండి అంచలంచెలుగా అభివృద్ధిని సాధిస్తూ అగ్రస్థానంలో నిలిచాం.

- బ్యాగ్‌ఫిల్లా ఓవర్ సీస్ వారి సాంకేతిక సహకారం.
- వాటర్ ప్రూఫ్ ప్యాకింగ్ మెటీరియల్ తయారి.
- నింపుటకు మరియు ఖాళీచేయుటకు ఉపయోగించే మిషన్ల తయారి.
- జ్యూట్‌తో జంబో బ్యాగ్ తయారి.
- కస్టమర్ల సౌకర్యార్థం అవసరమైన భారీ సరకు రవాణ సదుపాయ విభాగం.

అంతర్జాతీయ నాణ్యత కలిగిన వస్తువులను తయారు చేస్తూ లాభాలబాటలో పయనిస్తున్న సంస్థ స్టాన్‌ప్యాక్స్ (ఇండియా) లిమిటెడ్.

## ISSUE OPENS ON 25-5-95

## STANPACKS (INDIA) LIMITED

NELLORE - MADRAS - BANGALORE

*Flixing its muscles in the packaging industry.*

ROOPA ADS, PH:


Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (I) Ltd